# 9. నాయకుడు

ఎన్నిసార్లోడిపోయినా ధైర్యం చెడకుండా మళ్ళీ దండెత్తడానికి ప్రయత్నించిన గజనీ మహమ్మదులా చెట్టుదగ్గరి కొచ్చాడు జనార్ధన్. చెట్టెక్కి పై కొమ్మనున్న శవాన్ని భుజంపై వేసుకొని చెట్టుదిగాడు... శ్మశానం దిక్కు గబగబా నడుస్తున్న జనార్ధన్‌తో శవంలోని భేతాళుడు

“ఓ మనిషీ! నీ యూనిఫాం బట్టలు, కంపనీ బూట్లు, మోటుబారిన చేతులు చూస్తుంటే నువ్వో కార్మికుడివని అర్థమవుతూనే వుంది నువ్వు కార్మిక నాయకుడివి కావాలని ప్రయత్నిస్తున్నావు– అవునా–?” అన్నాడు

“అవును -కేవలం డబ్బు సంపాదనకోసం, పేరు ప్రతిష్ఠల కోసమో నేను నాయకుడు కావాలనుకోవడం లేదు. నిస్వార్థంగా సేవచేయాలన్న భావంతోనే నాయకుడవడానికి విద్యార్థిదశనుండీ ప్రయత్నిస్తునేవున్నాను. మిడిల్ స్కూల్లో వున్నప్పుడు మొదటిసారిగా విద్యార్థి యూనియన్ ప్రెసిడెంటు పదవికీ పోటీచేసాను కాని నాకెదురుగా పోటీచేసిన సర్పంచ్ కొడుకును ఉపాధ్యాయులు సాయంచేసి గెలిపించారు హైస్కూల్లోనూ పోటీ చేసాను. నాకు పోటీగా నిల్చున్న భూస్వామి కొడుకు కత్తిచూపి బెదిరించి నన్ను విరమింపజేసాడు, కాలేజీలోనూ పోటీ చేసాను కానీ నాకెదురు పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లోలా వేలు ఖర్చుచేస్తే నాకు గెలవడం సాధ్యం కాలేదు . . —? ఉద్యోగం దొరికింతర్వాత కార్మిక యూనియన్లో పోటీ చేస్తున్నాను కానీ గెలవడం సాధ్యంకాలేదు గొణుక్కున్నట్టనుకొని మౌనంగా నడుస్తున్నాడు జనార్ధన్

“ఓ మనిషి! బరువులు మోస్తూ, బట్టలుతుకుతూ శ్రమను మరచి పోవడానికి రాగాలు తీసుకునే శ్రమ జీవుల్లా నీకు నా బరువు తెలియకుండా

ఉండడానికో కథ చెబుతాను అని కథ చెప్పడం మొదలుపెటాడు భేతాళుడు

అంతకుముందా ప్రదేశం బీములు దూరవి చిట్టడివిలా వుండేది గనులు పడటం వల్ల అదో గొప్ప పారిశ్రామిక ప్రదేశంగా మారింది గ్రామాల్లో రాత్రింబవళ్ళు పనిచేసినా డొక్కలు నిండనివాళ్ళు, వ్యవసాయాలు నడవక పొట్ట చేతబట్టుకొని వచ్చినవాళ్ళు, నిరక్షరాస్యులు, మెట్రిక్‌లు, బియ్యేలు, యూనివర్శిటీ చదువులు వెలగబెట్టినవాళ్ళు ఇలా రకరకాల మనుషులక్కడ వేల సంఖ్యలో పనిచేస్తున్నారు. అయితే ఆ కార్మికులపై ఆధారపడి బతికే పరాన్నభుక్తులు రంగులు పూసుకొని, వేషాలేసుకొని కార్మికుల నాయకుల రూపంలో వెలిసారు వీళ్ళు ఔరంగజేబు కాలంలో జుట్టు పన్నులా ప్రతి కార్మికుడి దగ్గరా నెలనెలా చందాల రూపంలో డబ్బులు వసూలు చేయసాగారు ఇవ్వనివారిని అదిరించి బెదిరించి వసూలు చేస్తున్నారు

ఒక నాయకుడు కార్మికుల దగ్గరికెళ్ళి బోనస్‌లిప్పిస్తామని, బట్టలిప్పిస్తామని బూట్లిప్పిస్తామని అనేక రకాల సౌకర్యాలను కల్పిస్తామని చెపుతూ వాళ్ళనాకర్షిస్తాడు.

మరో నాయకుడు సెలవు దినాలు పెంచుతామని, మెడికల్ వసతి కల్పిస్తామని. మేనేజిమెంటుతో మాట్లాడి అన్ని వసతులూ చేకూర్చుతామని అరచేతిలో స్వర్గం చూపుతాడు,

మరో నాయకుడు మేనేజిమెంటుతో మాట్లాడి పని నుండి తొలగించబడిన కార్మికులను చేర్పిస్తామని చెబుతాడు. ఒకరు తనకు ఎమ్మెల్లేతో మంచి సంబంధాలున్నాయంటే మరొకరు మంత్రితో నే ఉన్నాయంటారు. ఒకరు కేంద్రి నాయకులు దగ్గిర వారంటే మరొకరు రాష్ట్రనాయకులు దగ్గరి వారంటారు.

కులాలవారిగా, ప్రాంతాల మతాలవారిగావారిగా కార్మికులను విభజిస్తూ, సెంటిమెంట్లను రెచ్చగొడుతూ తమతమ గ్రూపులను ఏర్పరచుకొన్నారు. ఎవరూ మాట్లాడకున్నా వచ్చేకొన్ని ఆర్థికపరమైన డిమాండ్లను తామే సాధించామని కార్మికుల న్నీ చేస్తామంటూ నాయకులుగా వెలిగిపోతున్నారు, అలాంటి సమయంలో ఉన్నతవిద్య, సంస్కారం కలిగివుండి ఎన్నో దేశాల చరిత్రలను, చరిత్రగతులను మార్చిన విధానాలను తెలుసుకున్న రాజకీయ చైతన్యం కలిగి నిజంగా కార్మికులకు సేవచేద్దామని రంగంలోకి దిగాడు భీమయ్య.

కార్మికులు ఐక్యంగా వుండాలని, అలా వుంటేనే ఏదైనా సాధించుకోవచ్చని. కార్మికులంతా రాజకీయంగా చైతన్యవంతులు కావాలని చెప్పసాగాడు.... కార్మికులు కులాలుగా, మతాలుగా విడిపోవద్దని, కేవలం ఆర్థికపరమైన డిమాండ్లకే సమయమంతా వృధాచేయొద్దని ఉపన్యాసాలివ్వసాగాడు ప్రతిదానికీ కార్మికుడు ముందుకొచ్చి పోరాడాలని, పోరాటంతోనే ఏదైనా సాధించుకోవచ్చని చెప్పసాగాడు ఎన్నో రాజకీయ విషయాలు బోధిస్తూ చందాలు వసూలు చేయకుండా అందరికీ తలలో నాలుకై తిరగాడు.... తర్వాత కార్మిక యూనియన్ ఎన్నికల్లో పాల్గొనడం మొదలుపెట్టాడు. కాని ఎన్నిసార్లు పోటీచేసినా, ఎంత చిత్తశుద్ధితో పనిచేద్దామని చూసినా గెలుపు అతన్ని వరించడం లేదు. ప్రతిసారీ అతడుతప్ప ఎవరో ఒకరు గెలుస్తున్నారు.

కథ చెప్పడం ఆపాడు భేతాలుడు.

"నిస్వార్థంగా సేవచేద్దామని ముందుకొచ్చిన భీమయ్యెందుకు గెలవడం లేదు—? కార్మికులు విద్యావంతులై కూడా అతన్నెందుకు గెలిపించడం లేదు—? నాయకుడు కావాలన్న భీమయ్య కోర్కె నెరవేరుతుందా—?

ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలిసీ చెప్పక పోయావో నీకు విష వాయు ప్రమాదం కలుగాలని శపిస్తాను జాగ్రత్త—అన్నాడు భేతాళుడు-

"భీమయ్య ప్రతి సమస్యలోనూ కార్మికులంతా ఉండాలంటే ఆ నాయకులు మేమే అన్ని సాధించి పెడతామంటున్నారు- భీమయ్య కార్మికుల్లో రాజకీయ చైతన్యం కావాలంటున్నాడు—ఆర్థికపరమైన డిమాండ్ల వరకే పరిమితమైన కార్మికులకు భీమయ్య మాటలు రుచించలేదు -తమ కడుపులో చల్లకదలకుండా అణా పావలాలు సాధించిపెట్టే నాయకులే మంచి వాళ్ళనుకున్నారు- వాళ్ళకున్న రాజకీయ పరిజ్ఞానమే రాహిత్యమే ఇందుక్కారణం—పోగా కులాలుగా—రకరకాలుగా విభజి చి ఓట్లుగుంజే ఆ నాయకులున్న ఓటర్లు ఏ కులాలు—వద్ద టున్న భీమయ్యకు దొరుకలేదు—భీమయ్య ఇంకా వాళ్ళను చైతన్యవంతులను చేయాల్సివుంది—

చదువుకున్నా కార్మికులూ భీమయ్యలాంటి వాళ్ళనర్థం చేసుకోక పోవడానిక్కారణం అక్షరజ్ఞానం నేర్పే ఈ చదువులు ఆలోచించడం నేర్పక పోవడం—

భీమయ్యలాంటివాళ్ళు మరింత కృషిచేసి కార్మికుల చైతన్యస్థాయిని పెంచిచే అతనికోర్కె తప్పకుండా నెరవేరుతుంది — ఓడిపోతున్నంత మాత్రాన అతడు నిరుత్సాహపడాల్సిన అవసరంలేదు—"

జనార్ధన్‌కు మౌనభంగం కాగానే శవంతో సహా మాయమై మళ్ళీ చెట్టెక్కాడు భేతాళుడు

[జీవగడ్డ 20ఏప్రిల్ 86]